క్లుప్తంగా

ఎఫ్ఎన్ఓ సేవలు అమూల్యం



సావిత్రిని సత్కరిస్తున్న రుయా అధికారులు

తిరుపతి తుడా: రోగులకు అందించే వైద్య సేవల్లో ఎఫ్ఎన్ఓల సేవలు అత్యంత అమూల్యమైనవని రుయా సూపరింటెండెంట్ డాక్టర్ రవిప్రభు అన్నారు. 30 ఏళ్ల పాటు రుయాలో ఎఫ్ఎన్ఓగా పనిచేస్తూ పదవీ విరమణ చేసిన టి.సావిత్రిని శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె సేవలను అధికారులు కొనియాడారు. దుశ్శాలువా, జ్ఞాపికతో ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రుయా అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ రత్నరాజు, ఏఓ రమేష్, భానుమతి, గిరిప్రసాద్, యూనియన్ నాయకులు వరప్రసాద్, రాజా, సుబ్రమణ్యం, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న టాలెంట్ ఫెస్ట్



జాతీయ భక్తి గీతానికి విద్యార్థినుల నృత్యం

తిరుపతి సిటీ: జాతీయ సంస్కృత వర్సిటీలో టాలెంట్ ఫెస్ట్ మూడో రోజు శనివారం ఘనంగా సాగింది. కార్యక్రమంలో నిర్వహించిన సాంస్కృతిక, జానపద నృత్య పోటీలు చూపరులను ఆకట్టుకున్నాయి. దేశంలోని వివిధ వర్సిటీల నుంచి విచ్చేసి సంస్కృత విద్యార్థినీవిద్యార్థులు చేసిన పోటాపోటీ నృత్యాలతో వర్సిటీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ప్రధానంగా శాస్త్ర భాషణ పోటీలు, క్విజ్, బ్యాడ్మింటన్ క్రీడా పోటీలు అలరించాయి. వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, రిజిస్ట్రార్ రమాశ్రీ, ప్రొఫెసర్ దక్షిణమూర్తి శర్మ, వి.సేతురామ్ పోటీలలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.



సాంప్రదాయ నృత్యప్రదర్శన

వైఎస్ఆర్ సీపీతోనే ప్రజలకు మేలు



టీటీడీ చైర్మన్ ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ సీపీలో చేరిన వామపక్ష నాయకుడు నారాయణబాబు



టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ సీపీలో చేరిన యువత

- తిరుపతిలో అభినయ్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులయ్యాం
- వైఎస్ఆర్ సీపీలోకి సీపీఎం, సీపీఐ నేతలు
- టీడీపీ జనసేన నుంచి భారీగా యువత చేరికలు
- కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించిన భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి మంగళం: నాలుగున్నరేళ్లల్లో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించి ప్రజలకు మేలు చేసిన ఏకైక పార్టీ వైఎస్ఆర్ సీపీ మాత్రమేనని టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి స్పష్టం చేశారు. తిరుపతి 34, 44వ డివిజన్లలో శనివారం భూమన కరుణాకరరెడ్డి సార్వత్రిక ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు, తిరుపతి భూమన అభినయ్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై 30ఏళ్లపాటు సీపీఎం, సీపీఐ పార్టీల్లో క్రియాశీలకంగా ఉంటూ ప్రజలకు సేవలందించిన నారాయణబాబు ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ సీపీలో చేరారు. ఆయనతో పాటు టీడీపీ, జనసేనల నుంచి నవీన్, అర్జున్‌రెడ్డి, సాయిరెడ్డి, అనిల్, అంకయ్య, యుగంధర్, అరుణ్ కుమార్ తదితర యువకులు వందల సంఖ్యలో వైఎస్ఆర్ సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వామపక్ష పార్టీల్లో ఉంటూ ప్రజలకు అనేక రూపాల్లో ఎనలేని సేవలందించిన నాయకుడు నారాయణబాబు అని కొనియాడారు. అలాంటి నాయకుడు వైఎస్ఆర్ సీపీలో చేరడం అభినందనీయమన్నారు. దేశాభివృద్ధికి యువతే కీలకమని, యువత తలుచుకుంటే రాజకీయాలనే శాసించగలరని, అలాంటి యువత భారీగా వైఎస్ఆర్ సీపీలో చేరుతుండడం గర్వంగా ఉందన్నారు. జననేత జగనన్న అధికారంలోకి వచ్చాకే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెడుతోందని కరుణాకరరెడ్డి చెప్పారు. యువతను ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. తిరుపతి నగరాన్ని మెట్రో నగరాలకు దీటుగా అభివృద్ధి చేశామన్నారు. రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, తిరుపతిలో అభినయ్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై వైఎస్ఆర్ సీపీలో చేరామని సీపీఎం, సీపీఐ నాయకుడు నారాయణబాబు, యువత తెలిపారు. తిరుపతి అభివృద్ధితోపాటు యువత భవిష్యత్తు కోసం అభినయ్ పడుతున్న తపన అభినందనీయమన్నారు. అభినయ్ అన్న వెంటే నడిచి పార్టీని గెలిపించి యువత సత్తా చూపుతామన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి



ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న మహిళలు



మాట్లాడుతున్న వైఎస్ఆర్ సీపీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం: దేశంలోని నగరాలే ఆశ్చర్యపోయేలా తిరుపతి నగరాన్ని అభివృద్ధి చేశామని వైఎస్ఆర్ సీపీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి సగర్వంగా తెలిపారు. తిరుపతి 20వ డివిజన్ ఎమ్మార్‌పల్లి 49వ డివిజన్ రాజీవ్ గాంధీ కాలనీలో శనివారం భూమన అభినయ్‌రెడ్డి ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతితో తనకు విడదీయలేని బంధం ఉందని, నగరం ఎలా అభివృద్ధి చెందిందో గమనించాలన్నారు. ఇదంతా తిరుపతిపై తనకున్న ప్రేమ, మమకారంతోనే నేను ఇవన్నీ చేయగలిగానని చెప్పారు. ఊహించని విధంగా అభివృద్ధి చెందింది కాబట్టే నేడు విద్య, వైద్యంతోపాటు ఐటీ కంపెనీలు సైతం తిరుపతి వైపు చూస్తున్నాయన్నారు. పారిశ్రామికవేత్తల చూపు మన నగరంపై పడిందన్నారు. తిరుపతి నగరంలో ఇప్పటివరకు 20 మాస్టర్ ప్లాన్ రోడ్లే కాకుండా 7 ఫ్రీలెఫ్ట్ రోడ్లు, 5 స్లిప్‌వే రోడ్లు, ఇంటర్నల్ రోడ్లు, కూడళ్ల సుందరీకరణ చేసి ట్రాఫిక్ ఫ్రీ నగరంగా చేయగలిగానని చెప్పారు. భవిష్యత్తులో మరో 14 మాస్టర్ ప్లాన్ రోడ్లు నిర్మించే ప్రణాళికలు కూడా రూపొందించానన్నారు. తిరుపతికి భవిష్యత్తులో ఐటీ ఇండస్ట్రీలు తీసుకొచ్చేలా అడుగులు వేస్తున్నానని తెలిపారు. అందుకోసం ఇప్పటికే పలు మిడ్ సైజ్ కంపెనీలతో చర్చించామన్నారు. అంతేకాకుండా తిరుపతిని నేరరహిత నగరంగా మార్చడానికి ఆధునిక టెక్నాలజీ ఉపయోగించి 4 వేల సీసీ కెమెరాలతో అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిఘా నీడలో ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నానని తెలిపారు. పారిశుధ్యం విషయంలో తిరుపతిని అగ్రస్థానంలో నిలపాలనేదే తన తపన అన్నారు. రానున్న ఎన్నికల్లో కులాలను చూసి ఓట్లు వేయకుండా తిరుపతిలో చేసిన అభివృద్ధిని చూసి తనకు ఓట్లు వేసి గెలిపించాలని అభినయ్‌రెడ్డి అభ్యర్థించారు. చిన్నవయసులోనే పెద్ద ఆలోచనలతో తిరుపతిని అద్భుతంగా అభివృద్ధి చేసిన అభినయ్‌రెడ్డి మాత్రమే మాకు ఎమ్మెల్యే అని స్థానిక ప్రజలు ముక్తకంఠంతో తెలిపారు. ఇన్నేళ్లల్లో ఎప్పుడూ ఇంత అభివృద్ధి చూడలేదని, తిరుపతిలోని మాస్టర్ ప్లాన్ రోడ్లపై వెళుతుంటే ఆనందంగా ఉందని తెలిపారు.

తాగునీటి ఇక్కట్లపై అప్రమత్తం



మాట్లాడుతున్న జేసీ హెచ్ఎం ధ్యానచంద్ర

తిరుపతి అర్బన్: వేసవి తీవ్రత నేపథ్యంలో తాగునీటి ఎద్దడి లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ హెచ్ఎం ధ్యానచంద్ర సిబ్బందిని ఆదేశించారు. కలెక్టరేట్‌లో తాగునీటి సమస్యలపై తిరుపతి కార్పొరేషన్ కమిషనర్ అదితిసింగ్‌తో కలిసి శనివారం అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. జేసీ మాట్లాడుతూ సెప్టెంబర్ 30వ తేదీ వరకు తాగునీటి వసతి కల్పించడానికి తగు చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ జిల్లా అధికారి విజయకుమార్‌ను ఆదేశించారు. అనంతరం కండలేరు జలాశయంలోని నీటిని తెలుగుగంగ కాలువ ద్వారా తిరుపతి, శ్రీకాళహస్తి ప్రాంతాలకు తరలించే విషయంపై చర్చించారు. ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్ వెంకటరమణ, డీపీఓ రాజశేఖర్‌రెడ్డి, తెలుగుగంగ ఎస్ఈ ఎంవీ రమణారెడ్డి పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు

ఎన్నికల సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ఏర్పాట్లు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్, వెంకటగిరి అసెంబ్లీ ఈఆర్ఓ ధ్యాన్‌చంద్ర పేర్కొన్నారు. శనివారం తిరుపతి ఎస్వీ జూనియర్ కళాశాలలో వెంకటగిరి అసెంబ్లీ కేటాయించిన కౌంటింగ్ హాల్‌తోపాటు స్ట్రాంగ్ రూమ్‌ను ఆయన పరిశీలించారు. అధికారులకు ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ఆయనతోపాటు తిరుపతి ఆర్డీఓ నిషాంత్‌రెడ్డి తదితర అధికారులున్నారు.

తిరుమల ఘాట్ రోడ్‌లో ప్రమాదం

తిరుమల: మొదటి ఘాట్ రోడ్‌లో శనివారం జరిగిన ప్రమాదంలో ఓ భక్తురాలు మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బెంగళూరుకు చెందిన మురళీధర్, భవాని(43) దంపతులు పదిమంది కుటుంబ సభ్యులతో కలిసి మూడు కార్లలో శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చారు. దర్శనానంతరం శనివారం సాయంత్రం మురళీధర్, భవానితో పాటు వారి ఇద్దరు పిల్లలు ప్రజ్వల్, నిస్సార్గ్, మరో బాలిక రక్షితతో కలిసి ఒక కారులో తిరుగు పయనమయ్యారు. మొదటి ఘాట్ రోడ్ ఎలిఫెంట్ ఆర్చి దాటిన తర్వాత అదుపు తప్పి, ఎడమవైపు అడవిలోకి దూసుకెళ్లింది. వెనుక వస్తున్న కుటుంబ సభ్యులు ప్రమాదానికి గురైన కారులోని మురళీధర్ దంపతులను పిల్లలను బయటకు తీశారు. అంబులెన్స్‌లో తిరుమలలోని అశ్విని ఆసుపత్రికి తీసుకెళ్లగా, డాక్టర్లు పరిశీలించి భవాని అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. పిల్లలు స్వల్ప గాయాలతో బయటపడగా డ్రైవింగ్ చేస్తున్న మురళీధర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న టీటీడీ ఈవో ధర్మారెడ్డి ఆసుపత్రికి చేరుకుని వారిని పరామర్శించారు.

దళితుల సంక్షేమ సారథి సీఎం జగన్



మాట్లాడుతున్న ఐక్య దళిత మహానాడు జాతీయ అధ్యక్షుడు కల్లూరి చెంగయ్య

తిరుపతి కల్చరల్: వివక్ష లేని పాలనతో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దళితుల సంక్షేమానికి బాట వేస్తున్న సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని ఐక్య దళిత మహానాడు జాతీయ అధ్యక్షుడు కల్లూరి చెంగయ్య తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆయన మాట్లాడారు. టీడీపీ పాలనతో దగాపడి అవమానానికి గురైన దళితులను ఆదరించే నాయకుడు కావాలనే ఆకాంక్షతో గత ఎన్నికల్లో ఐక్య దళిత మహానాడు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం రాష్ట్ర వ్యాప్తంగా తిరిగి పనిచేసినట్లు వివరించారు. ఈ ఎన్నికల్లో కూడా సైతం దళిత పక్షపాతి అయిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ గెలిపించి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ఐక్య దళిత మహానాడు నేతలు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఐక్య దళిత మహానాడు తిరుపతి జిల్లా అధ్యక్షుడు కొప్పాల మురళి, కడప జిల్లా అధ్యక్షుడు గాలి ప్రతాప్, నెల్లూరు జిల్లా అధ్యక్షుడు గాది సుమన్, రాష్ట్ర కార్యదర్శి పిల్ల సిద్దేశ్వర్, చిత్తూరు జిల్లా అధ్యక్షుడు బి.పరంధామయ్య పాల్గొన్నారు.

యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మల్లం రవి



నియామక పత్రాన్ని అందజేస్తున్న అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం: వైఎస్ఆర్ సీపీ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా మల్లం రవికుమార్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం తిరుపతి పద్మావతిపురంలోని ఎమ్మెల్యే నివాసంలో తిరుపతి వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు అజయ్‌కుమార్ నియామకపత్రాన్ని మల్లం రవి కుమార్‌రెడ్డికి అందజేశారు. తిరుపతి జిల్లాలోని యువతతో మమేకమై పార్టీ గెలుపునకు కృషి చేయాలని భూమన అభినయ్‌రెడ్డి సూచించారు.

అనుబంధ రంగాలపై దృష్టి

తిరుపతి సిటీ: ఎస్వీ వ్యవసాయ కళాశాల కీటక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శనివారం మహిళా రైతులకు తేనెటీగలు, పట్టు పురుగుల పెంపకంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు వ్యవసాయంతోపాటు అనుబంధ రంగాలైన తేనెటీగలు, పట్టు పురుగుల పెంపకంపై దృష్టి సారించాలని సూచించారు. ఇవి ఆదాయ వనరులను పెంపొందించేందుకు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కీటక విభాగం అధ్యాపకులు ఎం.రాజశ్రీ, వి.చలం, బీఎల్ మనీషా, విద్యార్థులు పాల్గొన్నారు.

దళితులను హేళన చేసిన బాబుకు గుణపాఠం తప్పదు



మాట్లాడుతున్న నల్లాని బాబు, కోటూరి ఆంజనేయులు తదితరులు

తిరుపతి కల్చరల్: దళితులంటే చులకన భావంతో వారిని హేళన చేసి అవమానించిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకి రానున్న ఎన్నికల్లో గుణపాఠం తప్పదని వైఎస్ఆర్ సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నల్లానిబాబు, కార్పొరేటర్ కోటూరి ఆంజనేయులు, దళిత నేత దేవదానం స్పష్టం చేశారు. శనివారం లక్ష్మీపురం సర్కిల్‌లోని వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. చంద్రబాబు దృష్టిలో దళితులు డ్రైవర్లు అయితే మనుషులు కాదా, అగ్రకులాల్లో ఉన్నవారే మనుషులా అని ప్రశ్నించారు. బడుగు బలహీనవర్గాల సంక్షేమ సారథి అయిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దళితుడైన ఒక టిప్పర్ డ్రైవర్‌కు రాజకీయ ఎదుగుదలకు అవకాశం కల్పిస్తూ ఎమ్మెల్యే సీటు కేటాయించారన్నారు. ఇది ఓర్వలేని పెత్తందారీ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు దళిత అభ్యర్థిని హేళన చేస్తూ అవమానించడం దుర్మార్గమన్నారు. చంద్రబాబు నాయుడికి మొదటి నుంచి దళితులంటే చులకన భావం ఉందన్నారు. చంద్రబాబుపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు తక్షణమే దళితులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా దళితులు, మైనారిటీలు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వెంటే ఉన్నారని, రానున్న ఎన్నికల్లో అంతా ఏకమై చంద్రబాబు కూటమికి ఓటుతో బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

పోలింగ్ కేంద్రాల్లో విస్తృత ఏర్పాట్లు



పోలింగ్ స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి అదితిసింగ్

తిరుపతి తుడా: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నట్లు తిరుపతి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ చెప్పారు. తిరుపతి నియోజకవర్గంలోని పలు పోలింగ్ స్టేషన్లను శనివారం ఎన్నికల నిర్వహణ అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. ఇప్పటికే చేపట్టిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల్లో చేపట్టాల్సిన చర్యలు, ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. నగరంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ఆరా తీశారు. సజావుగా ఎన్నికల ప్రక్రియను ముగించేందుకు అన్ని పార్టీలు సహకరించాలని ఆమె మీడియా ద్వారా కోరారు. అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, తిరుపతి అర్బన్ తహసీల్దార్ వెంకట సూర్యనారాయణ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సెక్టోరల్ అధికారులు పాల్గొన్నారు.

ఆర్‌కే అబాకస్ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న రామక్రిష్టారెడ్డి తదితరులు

తిరుపతి ఎడ్యుకేషన్: బైరాగిపట్టెడ ఆర్చి సమీపంలో నూతనంగా ప్రారంభించిన వీక్ష ది స్కూల్‌లో ఆర్‌కే అబాకస్ మెగా సమ్మర్ క్యాంప్ వాల్ పోస్టర్స్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్‌కే అబాకస్ ఫౌండర్ డాక్టర్ తాతిరెడ్డి రామక్రిష్టారెడ్డి మాట్లాడుతూ వేసవి కాలాన్ని వృథా చేయకుండా గణితంపై అవగాహనను, అబాకస్ శిక్షణలో మెళకువలను నేర్చుకోవాలని కోరారు. గణితం అంటే భయాన్ని వీడి, పట్టు సాధిస్తే భవిష్యత్తులో కాంపిటేటివ్ పరీక్షలను అత్యంత సులభంగా రాయవచ్చన్నారు. గణితంపై పట్టుతో పోటీ పరీక్షలను సులువుగా రాయవచ్చని ఎస్వీ ఐటీఐ డైరెక్టర్ ఓంప్రకాష్ రెడ్డి తెలిపారు. ఆర్‌కే అబాకస్ సంస్థ డైరెక్టర్ ఆర్‌కే విమలారెడ్డి మాట్లాడుతూ మొదటి బ్యాచ్ ఏప్రిల్ 5వ తేదీన, 2వ బ్యాచ్ ఏప్రిల్ 14న, 3వ బ్యాచ్ ఏప్రిల్ 24న, 4వ బ్యాచ్ మే నెల 1వ తేదీన, 5వ బ్యాచ్ మే నెల 10వ తేదీన ప్రారంభమవుతుందని చెప్పారు. ఆర్‌కే అబాకస్ మెగా సమ్మర్ క్యాంప్‌లో అత్యంత నిపుణులతో విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్టు ఎల్‌వీ ప్రేమానందరెడ్డి తెలిపారు. అన్నమయ్య డాన్స్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ శ్రీరామ్ బాబు, అకాడమి డైరెక్టర్ వి.వాసుదేవ రెడ్డి, రాజేష్ రెడ్డి పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు 99895 00074, 73865 02450, 83319 38339 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

ఎన్నికల వేళ... కలసికట్టుగా పని చేద్దాం

- పాకాల మండలంలో అభివృద్ధి పవర్ చూపుదాం
- కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం
- చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



కార్యకర్తలకు సూచనలు చేస్తున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

పాకాల: ఎన్నికల సమీపిస్తున్నాయని, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించేందుకు నాయకులు, కార్యకర్తలు అందరం కలసి కట్టుగా పని చేద్దామని తుడా చైర్మన్, చంద్రగిరి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని నీలామాలతి కల్యాణ మండపంలో మండలంలోని అన్ని పంచాయతీల నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోహిత్‌రెడ్డి అందరినీ ఆప్యాయంగా పలకరించారు. ఎన్నికలపై నాయకులతో సుదీర్ఘంగా చర్చించి దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలను అమలు పరచి అన్ని రకాల వయస్సు వారికి సమ న్యాయం చేశారని, ప్రతీ కుటుంబంలో అర్హులైన అందరికి పథకాలు అందాయని పేర్కొన్నారు. ఎప్పటికీ ప్రజలతోనే ప్రయాణం సాగిస్తామని భరోసా కల్పించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని, కోట్లాది రూపాయలతో మండలాన్ని అభివృద్ధి చేశారని తెలిపారు. మనం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని, గతంలో ఎన్నడూ జరగని విధంగా అభివృద్ధి పనులు చేసిన ఘనత వైఎస్సార్ సీపీకే దక్కుతుందన్నారు. జిల్లాల విభజన జరిగిన సమయంలో పాకాల మండలాన్ని తుడా పరిధిలో చేర్చేందుకు ఎమ్మెల్యే చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. సొంత నిధులతో పెళ్లి కానుకలు అందించడం, పండుగలకు సంక్రాంతి కానుకలు, ముస్లింలకు రంజాన్ తోఫా, క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలు అందించి అండగా నిలబడ్డారని పేర్కొన్నారు. కష్టం వస్తే ప్రత్యక్షంగా ఆదుకోవడానికి ముందు ఉండి పోరాటం చేసే నాయకుడు మన ఎమ్మెల్యే అని గుర్తు చేశారు. కరోనాలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలు ఇంటి నుంచి బయటకు రాలేని స్థితిలో కులం, మతం, ప్రాంతం, పార్టీ అంటూ తేడా లేకుండా ప్రతీ ఒక్కరిని ఆదుకున్న మహనీయుడు మన ఎమ్మెల్యే అన్నారు. కరోనా నుంచి బయట పడేందుకు ప్రతీ కుటుంబానికి మందులు, విటమిన్ టాబ్లెట్లు, కూరగాయలు, పండ్లు, కోడిగుడ్లు అందించారన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ముందస్తు చర్యల్లో భాగంగా మెడికల్ క్యాంపులు నిర్వహించి 36 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా అందించారని పేర్కొన్నారు. గతంలో ఎమ్మెల్యే చెవిరెడ్డిని ఆదరించిన విధంగానే తనను కూడా ఆదరించి గెలిపించాలని కోరారు. రాజకీయ నేపథ్యంలో పాకాలకు ప్రత్యేక గుర్తింపు ఉందని, తనను ఆశీర్వదించి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తండ్రి బాటలో నడుస్తూ ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేస్తానని పేర్కొన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా ప్రజలతో మమేకమై వారి అభివృద్ధికి అహర్నిశలు కష్టపడి పని చేస్తానని భరోసా కల్పించారు. అనంతరం నాయకులకు, కార్యకర్తలకు ఆత్మీయ విందు ఏర్పాటు చేసి సహపంక్తి భోజనాలను నిర్వహించారు.

వైఎస్సార్ సీపీలోకి జనసేన నాయకుడు

మండలంలోని కె.వడ్డేపల్లి పంచాయతీ, పోలిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకుడు రాజేంద్ర తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీ విధివిధానాలు నచ్చి, జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి, నియోజకవర్గంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రజలకు నిష్పక్షపాతంగా అందిస్తున్న సేవలకు ఆకర్షితులై తన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలసి పార్టీలో చేరుతున్నట్లు వివరించారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమాల్లో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి, పొలిటికల్ ఇన్‌చార్జ్ పులికేశవమూర్తిరెడ్డి, ఎంపీపీ లోకనాథం, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లివేడు విక్రమ్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మునీశ్వర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చెన్నకేశవరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు హరిప్రసాద్‌రెడ్డి, కపిలేశ్వర్‌రెడ్డి, గుండ్లూరు సురేష్, నాయకులు జనార్దన్‌రెడ్డి, మునీర్, భక్తభూపాల్ చౌదరి, శ్రీరాములురెడ్డి, చంటి, పవన్‌కుమార్, మధు, గోపి, డాక్టర్ శివకుమార్, నాగరాజ, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కన్వీనర్లు పాల్గొన్నారు.



జనసేన నాయకుడిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న మోహిత్‌రెడ్డి



కార్యకర్తలతో కరచాలనం చేస్తున్న మోహిత్‌రెడ్డి

వైఎస్సార్ సీపీలోకి వలసలు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న తుడా చైర్మన్, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

చంద్రగిరి: చంద్రగిరిలో అధికార పార్టీకి రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. ప్రతిపక్ష పార్టీ నాయకులు మూకుమ్మడిగా వైఎస్సార్ సీపీలో చేరుతున్నారు. శనివారం తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సమక్షంలో చంద్రగిరి మండలం, అగరాల గ్రామ పంచాయతీకి చెందిన టీడీపీ నాయకులు బషీర్, మున్న, హరినాథ్ ఆచారి వైఎస్సార్ సీపీలో చేరారు. అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సేవానిరతికి ఆకర్షితులై పార్టీలో చేరినట్టు తెలిపారు. యువ నాయకుడు, ఎమ్మెల్యే అభ్యర్థి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి విజయానికి తమవంతు కృషి చేస్తామని చెప్పారు. దేవారెడ్డి, భాస్కర్‌రెడ్డి, నాగేశ్వరరావు, మట్టా మధుసుదన్‌రెడ్డి పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటును వినియోగించుకోండి

చంద్రగిరి: సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు నిర్భయంగా ఓటు అనే ఆయుధాన్ని వినియోగించుకోవాలని సీఐ రామయ్య సూచించారు. శనివారం మండల పరిధిలోని గంగుడుపల్లి, మామండూరు, మల్లయ్యపల్లి, దోర్నకంబాల, రాయలపురం గ్రామాల్లో సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. ఎస్‌ఐలు రవీంద్ర నాయక్, అనిత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

క్లుప్తంగా

సీఎం జగనన్నతోనే అభివృద్ధి సాధ్యం



గ్రామస్తులకు సంక్షేమ పథకాల కరపత్రాలు అందిస్తున్న చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి

రామచంద్రాపురం: రాష్ట్రాభివృద్ధి సీఎం జగనన్న పాలనలోనే సాధ్యమని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని సీరామాపురం పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో మీతోనే.. మీ మోహిత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి గడపలోనూ మహిళలు మంగళ హారతులు పట్టి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని, చంద్రగిరిలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఢిల్లీరాణి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, వార్డు మెంబర్లు సుబ్రమణ్యంరెడ్డి, బాబురెడ్డి, వెంకటేశులురెడ్డి, చంద్రమోహన్, సంపూర్ణమ్మ, సెల్వకుమార్, ఎస్సీసెల్ మండల ప్రెసిడెంట్ వెంకటేష్, ఎస్సీసెల్ మండల వైస్ ప్రెసిడెంట్ సుధాకర్, మండల మహిళా అధ్యక్షురాలు కవిత, నాయకులు భానుకుమార్ రెడ్డి, శంకర్‌రెడ్డి, చిరంజీవులురెడ్డి, అశోక్, పూర్ణ, సెల్వకుమారి, శేఖర్, రాజేష్ బాబు, సర్పంచి భారతి, డివిజన్ అధ్యక్షుడు బాబు యాదవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నారంగారి ఎర్రమరెడ్డికి నివాళి



నారంగారి ఎర్రమరెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పిస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

చంద్రగిరి: రెడ్డివీధికి చెందిన నారంగారి ఎర్రమరెడ్డి(75) శుక్రవారం మృతి చెందారు. సమాచారం అందుకున్న యువ నాయకుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి శనివారం రెడ్డివీధికి చేరుకున్నారు. నారంగారి ఎర్రమరెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

వైభవంగా మహాకుంభాభిషేకం



స్వామివారిని దర్శించుకుంటున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

చంద్రగిరి: మిట్టపాళ్యం గ్రామంలో శ్రీదాస ఆంజనేయ స్వామి మహా కుంభాభిషేక మహోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. దివంగత మాజీ సింగిల్ విండో చైర్మన్ బోయరెడ్డిగారి చంద్రమౌళిరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారులు శ్రీనివాసులురెడ్డి, రవికుమార్‌రెడ్డి ఆలయాన్ని నిర్మించారు. శనివారం ఉదయం స్వామివారి కుంభాభిషేక మహోత్సవానికి తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి హాజరయ్యారు. ప్రత్యేక పూజలు అనంతరం చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని సత్కరించారు.

సంక్షేమం, అభివృద్ధే వైఎస్సార్ సీపీ అజెండా



ముంగళిపట్టు గ్రామంలో మీతోనే..మీ మోహిత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న చెవిరెడ్డి మంజుల

చంద్రగిరి: సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పనిచేస్తుంటే.. నియోజకవర్గంలోని ప్రతి పల్లెను మరింతగా అభివృద్ధి చేయాలనే అభిమతంతో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ముందుకు వెళ్తున్నారని చెవిరెడ్డి మంజుల అన్నారు. మీతోనే.. మీ మోహిత్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని ముంగళిపట్టు పంచాయతీలో సర్పంచ్ భారతి ఆధ్వర్యంలో ఆమె పర్యటించారు. ప్రతి గడపకు వెళ్తూ గడిచిన నాలుగున్నరేళ్ల పాలనలో వైఎస్సార్ సీపీ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించాలంటూ అభ్యర్థించారు. ఈ సందర్భంగా ముంగళిపట్టు గ్రామంలో ప్రజలు, మహిళలు చెవిరెడ్డి బిడ్డకు జేజేలు కొడుతూ రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిను ఎమ్మెల్యే గెలిపించుకుంటామంటూ గళమెత్తారు. చెవిరెడ్డి మంజుల మాట్లాడుతూ తనను నమ్మి ఓట్టేసిన ప్రజలకు మంచి చేయాలనే తపనతో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబానికి అండగా నిలిచారన్నారు. కోవిడ్ లాంటి విపత్కర సమయంలో రాజకీయాలకు తావివ్వకుండా ప్రతి కుటుంబ తన కుటంబంగా భావించి ఆదుకున్న వ్యక్తి అని తెలిపారు. తండ్రి అడుగు జాడల్లో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారన్నారు. తుడా చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తక్కువ కాలంలోనే ప్రతి పల్లెకు కావాల్సిన మౌలిక సదుపాయాలను కల్పించడంతోపాటు సీసీ రోడ్లు, వాటర్‌ప్లాంట్లు, కమ్యూనిటీ భవనాలు, రచ్చబండలు, డిజిటల్ లైబ్రరీలు, మెట్‌రోడ్లు, బీటీ రోడ్లు ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసిన ఘనత చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికే దక్కిందన్నారు. ప్రజలకు సేవ చేయాలనే తపనతో రాజకీయాల్లోకి వచ్చిన ఆయన్ను ఆశీర్వదించి, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, పార్టీ డివిజన్ అధ్యక్షుడు దేవారెడ్డి, నాయకులు దామోదర నాయుడు, యశ్వంత్ చౌదరి, మట్టా మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌కే అబాకస్ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న రామక్రిష్ణారెడ్డి తదితరులు

తిరుపతి ఎడ్యుకేషన్: బైరాగిపట్టెడ ఆర్చి సమీపంలో నూతనంగా ప్రారంభించిన వీక్ష ది స్కూల్‌లో ఆర్‌కే అబాకస్ మెగా సమ్మర్ క్యాంప్ వాల్ పోస్టర్స్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్‌కే అబాకస్ ఫౌండర్ డాక్టర్ తాతిరెడ్డి రామక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ వేసవి కాలాన్ని వృథా చేయకుండా గణితంపై అవగాహనను, అబాకస్ శిక్షణలో మెళకువలను నేర్చుకోవాలని కోరారు. గణితం అంటే భయాన్ని వీడి, పట్టు సాధిస్తే భవిష్యత్తులో కాంపిటేటివ్ పరీక్షలను అత్యంత సులభంగా రాయవచ్చన్నారు. గణితంపై పట్టుతో పోటీ పరీక్షలను సులువుగా రాయవచ్చని ఎస్వీ ఐటీఐ డైరెక్టర్ ఓంప్రకాష్ రెడ్డి తెలిపారు. ఆర్‌కే అబాకస్ సంస్థ డైరెక్టర్ ఆర్‌కే విమలారెడ్డి మాట్లాడుతూ మొదటి బ్యాచ్ ఏప్రిల్ 5వ తేదీన, 2వ బ్యాచ్ ఏప్రిల్ 14న, 3వ బ్యాచ్ ఏప్రిల్ 24న, 4వ బ్యాచ్ మే నెల 1వ తేదీన, 5వ బ్యాచ్ మే నెల 10వ తేదీన ప్రారంభమవుతుందని చెప్పారు. ఆర్‌కే అబాకస్ మెగా సమ్మర్ క్యాంప్‌లో అత్యంత నిపుణులతో విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్టు ఎల్‌వీ ప్రేమానందరెడ్డి తెలిపారు. అన్నమయ్య డాన్స్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ శ్రీరామ్ బాబు, అకాడమి డైరెక్టర్ వి.వాసుదేవ రెడ్డి, రాజేష్ రెడ్డి పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు 99895 00074, 73865 02450, 83319 38339 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

తిరుమల ఘాట్ రోడ్‌లో ప్రమాదం

తిరుమల: మొదటి ఘాట్ రోడ్‌లో శనివారం జరిగిన ప్రమాదంలో ఓ భక్తురాలు మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బెంగళూరుకు చెందిన మురళీధర్, భవాని(43) దంపతులు పదిమంది కుటుంబ సభ్యులతో కలిసి మూడు కార్లలో శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చారు. దర్శనానంతరం శనివారం సాయంత్రం మురళీధర్, భవానితో పాటు వారి ఇద్దరు పిల్లలు ప్రజ్వల్, నిస్సార్గ్, మరో బాలిక రక్షితతో కలిసి ఒక కారులో తిరుగు పయనమయ్యారు. మొదటి ఘాట్ రోడ్ ఎలిఫెంట్ ఆర్చి దాటిన తర్వాత అదుపు తప్పి, ఎడమవైపు అడవిలోకి దూసుకెళ్లింది. వెనుక వస్తున్న కుటుంబ సభ్యులు ప్రమాదానికి గురైన కారులోని మురళీధర్ దంపతులను పిల్లలను బయటకు తీశారు. అంబులెన్స్‌లో తిరుమలలోని అశ్విని ఆసుపత్రికి తీసుకెళ్లగా, డాక్టర్లు పరిశీలించి భవాని అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. పిల్లలు స్వల్ప గాయాలతో బయటపడగా డ్రైవింగ్ చేస్తున్న మురళీధర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న టీటీడీ ఈవో ధర్మారెడ్డి ఆసుపత్రికి చేరుకుని వారిని పరామర్శించారు.

తాగునీటి ఇక్కట్లపై అప్రమత్తం



మాట్లాడుతున్న జేసీ హెచ్‌ఎం ధ్యానచంద్ర

తిరుపతి అర్బన్: వేసవి తీవ్రత నేపథ్యంలో తాగునీటి ఎద్దడి లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ హెచ్‌ఎం ధ్యానచంద్ర సిబ్బందిని ఆదేశించారు. కలెక్టరేట్‌లో తాగునీటి సమస్యలపై తిరుపతి కార్పొరేషన్ కమిషనర్ అదితిసింగ్‌తో కలిసి శనివారం అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. జేసీ మాట్లాడుతూ సెప్టెంబర్ 30వ తేదీ వరకు తాగునీటి వసతి కల్పించడానికి తగుచర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ జిల్లా అధికారి విజయకుమార్‌ను ఆదేశించారు. అనంతరం కండలేరు జలాశయంలోని నీటిని తెలుగుగంగ కాలువ ద్వారా తిరుపతి, శ్రీకాళహస్తి ప్రాంతాలకు తరలించే విషయంపై చర్చించారు. ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్ వెంకటరమణ, డీపీఓ రాజశేఖర్‌రెడ్డి, తెలుగుగంగ ఎస్ఈ ఎంవీ రమణారెడ్డి పాల్గొన్నారు.

తిరుచ్చిపై శ్రీనివాసుడి విహారం



బంగారు తిరుచ్చిపై భక్తులను అనుగ్రహిస్తున్న స్వామి, అమ్మవార్లు

చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారు శనివారం సాయంత్రం బంగారు తిరుచ్చిపై భక్తులకు దర్శనమిచ్చారు. వారపు ఉత్సవాల్లో భాగంగా ఉదయం స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్య కైంకర్యాలను నిర్వహించారు. అనంతరం స్వామివారికి అభిషేక సేవ నిర్వహించి వజ్రవైఢూర్యాలు, మరకత మాణిక్యాలతో శోభాయమానంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. తదుపరి స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లను కల్యాణ మండపంకు వేంచేపు చేసి వైఖానస ఆగమోక్తంగా కల్యాణోత్సవాన్ని కనుల పండుగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం ఆలయ ఆవరణలో విద్యుత్ కాంతుల నడుమ స్వామి, అమ్మవార్లకు ఊంజల్ సేవ చేపట్టారు. సర్వాలంకర శోభితుడైన శ్రీనివాసుడు, అమ్మవార్లతో కలసి బంగారు తిరుచ్చి వాహనంపై ఆశీనులై నాలుగు మాడవీధులలో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మీ, ఏఈఓ గోపినాథ్, ఆలయ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్, అర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.